# కరోనా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**తూప్రాన్ రూరల్ :** కరోనావైరస్‌ను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తూప్రాన్ డీఎస్పీ కిరణ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం ఆయన పర్యటిస్తూ కరోనావ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల నుంచి లారీల్లో వెళ్తున్న వ్యక్తులను పోలీసులు గుర్తించి తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీదేవి, ఎస్‌ఐ సుభాష్‌లు వెళ్లి వాహనదారులకు అవగాహన కల్పించా రు. 44వ నంబర్ జాతీయ రహదారి నుంచి పట్టణానికి వాహనాలు రాకుండా దిగ్బంధనం చేశారు. వైద్య సిబ్బంది పట్టణంలోని ఇంటింటికీ తిరుగుతూ కరోనావైరస్‌పై అవగాహన కల్పిస్తూనే మరోవైపు కుటుంబాల వారిగా జలుబు, దగ్గు, జ్వరం నొప్పితో బాధపడుతున్న వారి వివరాలు సేకరించారు.



తూప్రాన్ రూరల్ : అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద పరిస్థితులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీదేవి, ఎస్‌ఐ సుభాష్, జీఎమ్మార్ సిబ్బంది